- జయజయ ధ్వానాల మధ్య సాగిన జానకిరాముల పరిణయం
- జిల్లాలోని అన్ని ఆలయాల్లో వైభవంగా జగత్కల్యాణ వేడుకలు
- కమనీయ క్రతువును కనులారా తిలకించి పులకించిన భక్తులు

# మణి భాసికమును నుదుటున గట్టి..

పాల్వంచ : భజనమందిరంలోని రామాలయంలో సీతారాముల కల్యాణం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఏప్రిల్ 17 : 'సిరి కల్యాణపు బొట్టును పెట్టి.. మణి భాసికమును నుదుటన గట్టి.. ఆణి ముత్యములు తలంబ్రాలుగా ఇరువుల మెరిసిన సీతారాముల కల్యాణము చూతము రారండి..' అంటూ సాగిన జానకిరాముల కల్యాణం.. భక్తులను భక్తిపారవశ్యంలో ఓలలాడించింది. శ్రీరామనవమి సందర్భంగా భద్రాద్రి జిల్లాలోని అన్ని ఆలయాల్లోనూ సీతారాముల కల్యాణోత్సవాలు అత్యంత రమణీయంగా సాగాయి. మేళతాళాలు, మంత్రోచ్చారణల నడుమ అభిజిత్ లగ్నంలో దశరథ మహారాజు కుమారుడైన వరుడు శ్రీరామచంద్రుడు.. జనక మహారాజు కుమార్తె అయిన వధువు సీతాదేవి పెళ్లి పీటను అలంకరించారు. బుగ్గన చుక్కతో, నుదుటన బాసికాలతో, దేహాన పట్టు వస్త్రాలతో కొలువైన జానకీరాముల కల్యాణ క్రతువు కడు కమనీయంగా సాగింది. ఎండలు మండిపోతున్న వేళ శాస్త్రోక్తంగా జరుగుతున్న సీతారాముల పరిణయం.. భక్తులకు నయనానందకరమైంది. బుధవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సాగిన ఈ కల్యాణోత్సవాన్ని కనులారా వీక్షించిన భక్తులు.. మదినిండా భక్తి భావంతో తన్మయత్వం చెందారు.

### అన్నదానాలు.. పానకం, మజ్జిగ పంపిణీలు..

నీలమేఘశ్యాముడైన శ్రీరామచంద్రమూర్తి కల్యాణోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు ఆలయాల్లో ఆయా ఆలయ కమిటీల బాధ్యులు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పులిహోర, పానకం, మజ్జిగ పంపిణీ చేశారు. కాగా, ఆయా కల్యాణ మహోత్సవాలకు ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. కొత్తగూడెం, పాల్వంచల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.

కొత్తగూడెం టౌన్ : నవమి సందర్భంగా పెద్దబజార్‌లో వైభవంగా నిర్వహిస్తున్న రాములోరి కల్యాణం

అశ్వారావుపేట : జమ్మిగూడెం గ్రామంలోని రామాలయంలో..

అన్నపురెడ్డిపల్లి : రామయ్య కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

అశ్వారావుపేట టౌన్ : కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

చండ్రుగొండ : తిప్పనపల్లి రామాలయంలో..

దమ్మపేట మండలం సుదాపల్లిలో..

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంలో..

టేకులపల్లి మండలం కోయగూడెంలో..

ఇల్లెందు రూరల్ : సీతారాములకు ప్రత్యేక పూజలు

అశ్వాపురం : మొండికుంట రామాలయం వద్ద..

బూర్గంపహాడ్ : గుట్ట లక్ష్మీపురంలో..

గుండాల : పడుగోనిగూడెం రామాలయంలో..

మణుగూరు : పీవీకాలనీలో సీతారాముల కల్యాణం

పినపాక: రామాలయంలో..

సారపాక : సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో..

జూలూరుపాడు : రాములోరి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కొత్తగూడెం అర్బన్ : హనుమాన్‌బస్తీలో..

చుంచుపల్లిలో..

## పరిమళించిన మానవత్వం

**తల్లిదండ్రులను కోల్పోయిన యువతి వివాహానికి సాయం**

జూలూరుపాడు, ఏప్రిల్ 17: తల్లిదండ్రులను కోల్పోయిన ఓ యువతి వివాహ ఖర్చుల కోసం ప్రజాప్రతినిధులు, యువకులు, నాయకులు ఆపన్నహస్తం అందించారు. రూ.30 వేలు నగదు, రెండు క్వింటాళ్ల బియ్యం అందజేసి పెద్ద మనసును చాటుకున్నారు. మండలంలోని కొత్తూరు పెద్దహరిజనవాడకు చెందిన పూర్ణకంటి నాగమణి అనే యువతి తల్లిదండ్రులు ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. అప్పటి నుంచి బంధువుల ఇంట్లో పెరుగుతున్న ఆమెకు ఇటీవల వివాహం నిశ్చయమైంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు, సొసైటీ మాజీ అధ్యక్షుడు పోలుదాసు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్థానిక యువకులు, నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు కలిసి రూ.30 వేల నగదు, రెండు క్వింటాళ్ల బియ్యం సేకరించారు. బుధవారం వాటిని ఆమెకు అందజేసి ఔదార్యం చాటుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు యల్లంకి సత్యనారాయణ, భూక్యా కళావతి, మంగ మూడి నాగేశ్వరరావు, అన్వర్‌పాషా, దుద్దు కూరి నాగేశ్వరరావు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, గాదె మల్లయ్య, లాకావత్ గిరిబాబు, పెండేల రాజశేఖర్, కడియాల శ్రీను, ఎండపల్లి సీతారాములు, నున్నా కృష్ణయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యువతికి నగదు, బియ్యం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు పోలుదాసు కృష్ణమూర్తి

## స్వామివారి తలంబ్రాలు పంపిణీ చేసిన దేవాదాయ శాఖ కమిషనర్

భద్రాచలం, ఏప్రిల్ 17 : భద్రాచలం సీతారామచంద్రస్వామివారి కల్యాణం బుధవారం వైభవంగా జరిగింది. స్వామివారి, అమ్మవారి శిరస్సులపై నుంచి పడిన తలంబ్రాలను దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తీసుకొని వీవీఐపీ సెక్టార్‌లోని భక్తులకు పంపిణీ చేశారు.

## కోడి పందేల స్థావరంపై దాడి

అశ్వారావుపేట, ఏప్రిల్ 17 : కోడి పందేల స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అల్లిగూడెం సమీపంలో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై శ్రీరాముల శ్రీను సిబ్బందితో దాడి చేశారు. దాడిలో ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకుని రూ.4,500 నగదు, రెండు కోడి పుంజులు, 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జూదరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పాత కక్షలతో వ్యక్తిపై దాడి

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 17: పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిపై దాడి చేసిన ఘటన మండలంలోని తోగ్గూడెంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. తోగ్గూడేనికి చెందిన సరియం రంగారావుకు అదే గ్రామానికి చెందిన బొర్రా సురేష్, ఏడుకొండలుకు పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సురేశ్, ఏడుకొండలు కలిసి మంగళవారం రాత్రి రంగారావును దూషించారు. కర్రలతో అతడిపై దాడి చేశారు. ఈ ఘటనలో రంగారావు ఎడమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం రంగారావు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 17: మండలంలోని జగన్నాథపురం పెద్దమ్మగుడి పార్కింగ్ ప్రదేశంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఐదు అడుగుల ఎత్తు, సుమారు 55 ఏళ్ల వయసు కలిగిన ఓ వ్యక్తి మధ్యాహ్నం పెద్దమ్మగుడి పార్కింగ్ ప్రదేశంలో మృతిచెంది ఉన్నాడు. అతడి శరీరంపై తెల్లరంగు చొక్కా, ప్యాంటు ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు గమనించి పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించారు. దీతో పంచాయతీ సిబ్బంది ఆ మృతదేహాన్ని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కార్యదర్శి సాయిరాం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మొక్కజొన్న చేను దగ్ధం

గుండాల, ఏప్రిల్ 17: ఎరగడి పడి మొక్కజొన్న చేను దగ్ధం అయిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకున్నది. పడుగోనిగూడెం గ్రామానికి చెందిన రైతు వూకె మల్లయ్య తన యాసంగి మొక్కజొన్న పంట కోతకు వచ్చింది. బుధవారం ప్రమాదవశాత్తు మొక్కజొన్న చేను ఎరగడి పడి సుమారు మూడు ఎకరాల చేను కాలి బూడిదైంది. పంట నష్టం విలువ సుమారు లక్ష పైబడి ఉంటుందని రైతు వాపోయాడు.

## గోదావరిలో వ్యక్తిని కాపాడిన గజ ఈతగాళ్లు

భద్రాచలం, ఏప్రిల్ 17 : సీతారాముల కల్యాణం వీక్షించేందుకు వచ్చిన అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన అంకినపల్లి భద్రయ్య గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోతుండడంతో ఒడ్డున ఉన్న గజ ఈతగాళ్లు గోదావరిలోకి వెళ్లి కొట్టుకు పోతున్న భద్రయ్యను కాపాడి ఒడ్డుకు తీసుకువచ్చారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

సత్తుపల్లి, ఏప్రిల్ 17: పట్టణానికి చెందిన ఓ వ్యక్తి చెరువులో పడిన మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని జవహర్‌నగర్‌కు చెందిన తాపీ కార్మికుడు గుంజా మారేశ్వరరావు(38) మంగళవారం రాత్రి బహిర్భూమి కోసం చెరువు వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. బుధవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన కొందరు చెరువులో మృతదేహాన్ని చూసి జవహర్‌నగర్‌కు చెందిన మారేశ్వరరావుగా గుర్తించారు.

## సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలి

**కలెక్టర్ ప్రియాంక ఆల**

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : శ్రీరామ మహా పట్టాభిషేకం గురువారం జరగనున్నందున రాష్ట్ర గవర్నర్ హాజరుకానున్నారని, విధులు కేటాయించిన అధికారులు ఉదయం 6గంటలకే కేటాయించిన విధులకు హాజరుకావాలని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గవర్నర్ పర్యటనపై బుధవారం ఐటీసీ విశ్రాంతి భవనంలో రెవెన్యూ, డీఆర్‌డీఏ, జెడ్పీ, పంచాయతీరాజ్ తదితరశాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శ్రీరామ పట్టాభిషేకం వేడుకలకు విధులు కేటాయించిన సెక్టార్ల అధికారులు సకాలంలో సెక్టార్లకు చేరుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మహా పట్టాభిషేకం కార్యక్రమాలకు కూడా స్ఫూర్తితో ఉదయం 6 గంటలకు సెక్టార్లకు చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. గవర్నర్ టైం టూ టైం షెడ్యూల్ ఫాలో కావాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌డీవో విద్యాచందన, జడ్పీ సీఈవో ప్రసూనరాణి, డీపీవో చంద్రమౌలి, ఆర్డీవోలు దామోదర్‌రావు, మధు, ఎస్‌డీసీ సుమ పాల్గొన్నారు.

## నవమి ఉత్సవాలు విజయవంతం పట్ల హర్షం

కలెక్టర్‌ను అభినందించిన సీఎస్ శాంతికుమారి

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ భద్రాచలం, ఏప్రిల్ 17 : శ్రీరామ నవమి మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హర్షం వ్యక్తం చేశారు. కల్యాణ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించడం పట్ల దేవాదాయ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌లను ఆమె అభినందించారు. సెక్టార్లోని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించి వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించడంతోపాటూ అత్యవసర వైద్యసేవలకు వైద్య చికిత్సా కేంద్రాలు, అంబులెన్స్‌లు, నిరంతర విద్యుత్ సౌకర్యం, పకడ్బందీగా పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేశారని జిల్లా యంత్రాంగాన్ని ప్రశంసించారు. అలాగే గురువారం జరుగనున్న మహా పట్టాభిషేకం కార్యక్రమానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా యంత్రాంగాన్ని ఆమె ఆదేశించారు.

## సాయిరాంపురంలో మంచినీటి ఎద్దడి

ములకలపల్లి, ఏప్రిల్ 17 : మండలంలోని మూకమామిడి పంచాయతీ సాయిరాంపురంలో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొంది. వారం రోజుల నుంచి గ్రామానికి మంచినీటి సరఫరా కావడంలేదు. ఈ విషయమై ప్రత్యేకాధికారి, సెక్రటరీకి సమస్య తెలిపినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మంచినీరు లేకపోవడంతో వ్యవసాయ బోరు బావి నుంచి ప్రజలు నీటిని తెచ్చుకుంటున్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్నపిల్లలు, వృద్ధులు తాగునీటికి తహతహలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## సాయిబాబా ఆలయంలో అన్నదానం

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్‌బాబు

భద్రాచలం, ఏప్రిల్ 17 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లో వేంచేసి ఉన్న సాయిబాబా ఆలయంలో నవమిని పురస్కరించుకొని బుధవారం మజ్జిగ, పానకం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మాగంటి సూర్యం జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు వీటిని పంపిణీ చేశారు.

## పెద్దమ్మగుడిలో ముగిసిన 'నవరాత్రి' ఉత్సవాలు

ప్రత్యేక అలంకరణలో అమ్మవార్ల విగ్రహాలు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 17: మండంలోని కేపీ-జగన్నాథపురంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో తొమ్మిది రోజులుగా జరిగిన శ్రీదేవీ వసంత నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఆలయంలో బుధవారం అమ్మవారికి సుప్రభాతసేవ, వేదపారాయణం, అరుణ పూర్వక సూర్యనమస్కారాలు, ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష కుసుమార్చన తదితర పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం బలిహరణ, ఉద్వాసన కార్యక్రమాలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను ముగించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో సుదర్శన్, రుత్విక్కులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరుటౌన్, ఏప్రిల్ 17: సింగరేణి వ్యాప్తంగా ఓసీ గనుల్లో పని చేస్తున్న ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో డైరెక్టర్(పా) ఎన్‌వీకే.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) బి.హనుమంతరావుకు వినతిపత్రాలు సమర్పించినట్లు ఆ సంఘం నాయకులు ఎస్డీ.నాసర్‌పాషా బుధవారం తెలిపారు. కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్, సీరా శ్రీనివాస్, రాజశేఖర్, యాకూబ్, పర్వేజ్ పాల్గొన్నారు.

## 'మనమంతా ఒక్కటే..'

భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ చేస్తున్న ముస్లింలు

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 17: శ్రీరామనవమి సందర్భంగా కొత్తగూడెంలో మత సామరస్యాన్ని చాటారు ముస్లిం సోదరులు. 'అన్ని మతాలూ ఒక్కటే.. మనమంతా ఒక్కటే..' అనే నినాదాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి.. హిందూ ముస్లిం బాలలు అలయ్‌బలయ్ చేసుకున్న చిత్రాలను ప్రదర్శించారు. అక్కడే టెంట్లు ఏర్పాటు చేసి.. రాములోరి కల్యాణానికి వెళ్లే భక్తులకు, బాటసారులకు పులిహోర, బెల్లం పానకం, మజ్జిగ పంపిణీ చేశారు. కొత్తగూడెం ఉర్దూఘర్ వద్ద బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన మసూద్, సుందర్లాల్ కోరి, అన్వర్, అబ్దుల్ సాలమ్, అబ్దుల్ మజీద్, ముజ్జు, నాగనాథ్, ఎండీ ఆలీ, యూసుఫ్, ఖదీర్ పాల్గొన్నారు.